
జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 27
సెప్టెంబర్ 2024






## ప్రకాష్ నగర్ బ్రిడ్జి చాప్ట పనులు ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం ఇటీవల వరద ముప్పుకి గురైన మున్నేరు పై నిర్మించిన ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరద కారణంగా బ్రిడ్జి దెబ్బతిన్న విషయం అందరికీ తెలిసిందే, కింద నుండి చాప్ట పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని మంత్రివర్యులు ఇటీవల పర్యటించి సందర్భంగా సంబంధిత అధికారులకు తెలియజేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు చాప్టర్ పనులను ప్రారంభించిన ఆర్ అండ్ బి అధికారులు...

# పర్యాటక గుమ్మంగా ఖమ్మం ఖిల్లా

### ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం పనులు

### పాలేరు, వైరా రిజర్వాయర్లలో బోటింగ్ రిక్రియేషన్

### దక్షణా అయోధ్య భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ

### పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక గుమ్మంగా తీర్చిదిద్దుతామని, ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కిల్లా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సెక్రటేరియట్ లో పర్యాటక అభివృద్ధిపై, ఖమ్మం జిల్లాలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనులపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలన్నారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ దగ్గర పార్కింగ్ కోసం, యంత్రాల తరలింపు కోసం స్థలం విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోయర్ పాయింట్ నిర్మాణానికి లకారం చెరువు పరిసర ప్రాంతం అనువుగా ఉంటుందని , ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చాలన్నారు. నిధులను సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, హెూటళ్ల నిర్మాణాలు, వాటర్ ఫాల్స్, హాళ్ళ నిర్మాణం రెండో దశలో చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ , ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాద్రి లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి వస్తువుల కల్పనకు కృషి చేస్తామన్నారు ఖమ్మం జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వైజ్ఞానిక యాత్రలకు శ్రీకారం చుడుతామన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం భక్త రామదాసు ధ్యాన మందిరం, కుసుమంచి శివాలయం టూరిజం సర్క్యూట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. టూరిజం కార్పోరేషన్ ఎండి మాట్లాడుతూ, రోప్ వే పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వాటి నిర్మాణ పనులు చేపట్టడానికి ఈ రంగములో పేరెన్నికగన్న సంస్థలను సంప్రదించడం జరిగిందన్నారు.

# కారేపల్లి లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, రజక సంఘం జిల్లా అధ్యక్షులు జూపల్లి కృష్ణ లు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సింగరేణి మండల రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం కారేపల్లి బస్టాండ్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన కార్యదీక్షపరురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మల్లెల నాగేశ్వరరావు, జూపల్లి నాగేశ్వరరావు ,తాళ్లూరు జానకి రాములు, తుపాకుల దరుగులు, తాళ్లూరి ప్రభాకర్, చెరుకూరి వీరభద్రం, గోకినపల్లి నాగరాజు, ఎడారి ఉపేందర్, గ్రామ పెద్దలు సురేందర్ మని యార్, తురక నారాయణ,



మేదరి టోని, ఎండి యాకూబ్ అలీ , హనీఫ్ ,మధు, ఆదెర్ల రాములు, చెవుల చందు, షేక్ మజీద్ పాషా, తొగర శ్రీను, గంగరబోయిన మురళి, షఫీ, సపావట్ నాగులు, పిల్లి వెంకటేశ్వర్లు, నాగవెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట ఋణాలు సద్వినియోగం చేసుకోవాలి.



కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: బ్యాంకు, సోసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డీసీసీబీ మేనేజర్ బాల రవికుమార్ లు అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సోసైటీలో 1310 మంది రైతులకు రూ.5.13 కోట్లు ప్రభుత్వ రుణమాఫీ చేసిందని వారిలో 828 మంది రైతులకు రూ. 3.84 కోట్లు తిరిగి రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. రుణాలను ధరణి నమోదు ప్రక్రియ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మల్టీ బ్యాంకులలో రుణాలు ఉన్న రైతులు ఒకే బ్యాంకులో ఋణాలు ఉండేలా చూచుకోవాలని దాని ద్వారా రైతు చెల్లించిన 7శాతం వడ్డీలో 3శాతం వడ్డీ రాయితీ వస్తుందని తెలిపారు. బ్యాంకులు రైతుల పొదుపు ఖాతాల స్తంభింపచేయటం వంటి చర్యలు చేయకుండా ఉంటారన్నారు. ఒకే బ్యాంకులో ఋణాలు పొందిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఋణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. సోసైటీలోని రైతులకు మరింత ఋణసౌకర్యం కల్పించటానికి డీసీసీబీ నిధులు మంజూరు చేసిందని వాటిని సోసైటీ పాలకవర్గం తీర్మానం ద్వారా పంపిణి చేయటం జరుగుతుందన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. రెన్యూవల్ చేసుకుంటేనే ఋణమాఫీ పైకం రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సోసైటీ కార్యదర్శి బొల్లు హన్మంతరావు,తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శప్రాయురాలు...

**ఎంఎల్ఏ మట్టా.**

**మహిళలకు స్ఫూర్తిదాయకం ఐలమ్మ..ఎంఎల్ఏ.**

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన**


**ఎమ్మెల్యే,రజక సంఘం నాయకులు.**





సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.: సాయుధ పోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం హాజరయ్యారు. ముందుగా మెయిన్ రోడ్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, పూలు తో జయంతి వేడుకలను నిర్వహించారు. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం వేంసూర్ రోడ్ లో గల దోబిగాట్ లో ఏర్పాటు చేసిన ఆమె విగ్రహానికి పూలమాలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లా, రామపర్తి మండలం, కిష్టాపురం లో 4వ సంతానంలో జన్మించిన చాకలి ఐలమ్మ అని ,రజకులకు స్వేచ్ఛ స్వతంత్రం కల్పించి, సమాజంలో సముచిత స్థానం కల్పించిన వీర వనితగా, ఆమె చిన్నప్పటి నుంచే కమ్యూనిస్టు భావాలతో ఉండేదని, పోరాటానికి ముందుగా ఉన్నదని, బానిస బ్రతుకు నుండి విముక్తి కల్పించేందుకు కృషిచేసి, ఈరోజు మహిళా లోకానికే, ఒక శక్తిగా, ఒక యుక్తిగా చెప్పుకునే అంత గొప్ప పేరు తెచ్చుకున్న మహానుభావురాలని కొనియాడారు. దొరల పాలన నుండి, రజాకార్ల పై తిరగబడి, దున్నేవాడిదే భూమి, దొరలకు ఎందుకు చేయాలని తిరగబడిన వీర మహిళ గా, పోరాటంలో తెలంగాణకే ఆదర్శవనితగా, ఈరోజు ఇంత ఘనంగా ఆమె పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటున్నామంటే అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఘనతని, ఆమె పోరాట ఫలితమని, నేటి యువత సమాజంలో ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రజకుల కోసం యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం రజకులు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అపరమైన అభిమానమని అన్నారు. అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. జోబిఘాట్ ను 4,5 నెలల్లో నిర్మాణం పూర్తి చేయిస్తానని అన్నారు. ఆమె జయంతి వేడుకలు సందర్భంగా మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ,విరివాడ నాగభూషణం, కొప్పుల నరేందర్ రెడ్డి , మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, వినుకొండ కృష్ణ, యూనిస్, నారాయణ వరపు శ్రీనివాస్, టోపీ శ్రీను,గాఫార్, రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అజ్మీరా వీరన్న ఆర్థిక సాయం.




కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ కి చెందిన చింత సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, దశదిన కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, ఇన్కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ల అనుచరుడు అజ్మీరా వీరన్న ,ఆ కుటుంబానికి 5వేల రూపాయలను గ్రామంలోని పెద్ద మనుషులు,యూత్ సభ్యుల తో కలిసి నగదును అందజేశారు. అదేవిధంగా గ్రామ మాజీ సర్పం చ్ అజ్మీరా అరుణ-నరేశ్ ల వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 5 వేల రూపాయలను హాస్పిటల్ లో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకు డోత్ కరణ్ సింగ్, అజ్మీరా నరేష్, భూక్యా రాంకీ, భూక్యా రవి, గ్రా మ పెద్దలు విష్ణు, భద్రం, సూర్యం, అశోక్, సత్యం, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.:చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను, మండల పరిధిలోని గంగారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరనారి భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరినుండి విముక్తి కల్పించిన వీరవనితగా పోరాడారని కొనియాడారు. రజకులకు సమాజంలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు నడిబొడ్డు నున్నటువంటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మా కుటుంబం తరఫున గంగారంలో రజకుల కోసం 30 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అక్రీడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: HYDERABAD

Letter No. 003491/MR/2024 Date:26.09.2024.

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
All the District Collectors,
Telangana State.

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section – Extension of the validity period of the existing State and District Journalists accreditation cards from 01.10.2024 for a period of (3)months i.e upto 31.12.2024– Reg.

Ref:- Govt.Memo.No.4959/I&PR/2024-2, dated: 26.09.2024 received from E.O. Spl. Secretary to Government, GA (I&PR) Department.

***

I am to inform that the validity of accreditation cards issued to the working journalists is going to expire on 30.09.2024. The constitution of the Special Committee for reviewing the Telangana Media Accreditation Rules -2016 issued vide G.O. Ms. No. 239 GA (I&PR) dated: 15.07.2016 and framing fresh guidelines for media accreditations is still awaiting from the government. To avoid inconvenience for the working journalists, the validity of accreditation cards is being extended for a period of (3) months i.e. upto 31.12.2024.

Therefore, I request you to extend the validity period of the existing district journalist accreditation cards from 01.10.2024 for a period of (3) months i.e. upto 31.12.2024.

Yours Faithfully
Sd/- M. Hanumantha Rao
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II
All the DPRO's in the State for information and necessary action

//f.b.o//

Joint Director (MR)

అక్రీడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్రీడేషన్ కార్డుల గడువును 01-10-2024 నుంచి 31-12-2024 వరకు పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయండి..



### తప్పు చేస్తే ఉపేక్షించను...ఎంఎల్ఏ మట్టా.

### మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే.

### ఇంటి పర్మిషన్ లేకుండా, ఇంటి నిర్మాణాలు జరిగితే ఉపేక్షించను..

సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.: ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలని, తప్పు చేస్తే ఉపేక్షించనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. బుధవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ శుభ్రత లేదని, దోమల విపరీతంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా ప్రజలు అనారోగ్యంతో ఉంటున్నారని, పారిశుధ్యం పై శ్రద్ధ కనిపించడం లేదన్నారు. ప్రజల నుంచి విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయని, ఆఫీసులో కూర్చుని ఏమి చేస్తున్నారు, ప్రజలకు సేవ చేసే ఉద్దేశం లేదా అంటూ అధికారులకు చురకలు అంటించారు. అనేక చోట్ల బిల్డింగ్ పర్మిషన్ లేకపోయినా నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితిలో ఇలాంటి పరిస్థితులు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటాను అన్నారు. ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని, పనుల ఎస్టిమేషన్ లో ఇష్టా రాజ్యం నడుస్తుందని, కచ్చితంగా క్వాలిటీని చూడాలి అన్నారు. అనంతరం సిబ్బందిని అపార్ట్మెంట్ వైస్ గా ఎవరు ప్రోగ్రెస్ ఎంతవరకు వచ్చింది అని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించను అని సిబ్బంది అందరికీ హెచ్చరించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కమల్ పాషా, గొల్ల మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ,రాకేష్, గాదె చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి






ఎర్రుపాలెం, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి :మండలంలోని మీనవోలు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం కింద పడి 26 సంవత్సరాల యువకుడు మృతి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మదిర పట్టణానికి చెందిన షేక్ షారుఖ్ (26) తండ్రి గౌసుద్దీన్ మీనవోలు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం మీనవోలు వైపు నుండి మధిర వెళుతుండగా వెనక వైపు నుండి వచ్చిన వాహనం క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరమ్మాయిలు, పెద్ద పాప కు ఐదు సంవత్సరాలు, చిన్న పాపకు మూడు సంవత్సరాలు వయసు ఉంటుంది. మృతుడు మధిర లో కంప్యూటర్ హార్డ్వేర్ పనిచేస్తాడు. మృతుని తండ్రి గౌసుద్దీన్ మీనవోలు స్కూల్లో సీనియర్ అసిస్టెంట్ గా, తల్లి కరెంట్ ఆఫీస్ లో పని చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్రుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## ప్లాటినం పత్తి విత్తనాలతో రైతులు అధిక దిగుబడి సాధిస్తారు.



కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: సింగరేణి మండలంలోని పేరేపల్లి గ్రామంలో వేద సీడ్స్ వారి ప్లాటినం ప్రత్తి రకం ప్రదర్శన క్షేత్రం స్థానిక రైతు పోట్ల వెంకటేశ్వర్లు ప్రత్తి చేనులో కంపెనీ యాజమాన్యంతో నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి సుమారు 650 మంది రైతులుతో స్థానిక డీలర్లు డిస్ట్రిబ్యూటర్లుతో ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కంపెనీ జనరల్ మేనేజర్ జి మనోహర్ రెడ్డి రైతులకు తగు సలహాలు సూచనలు అందించారు. ప్లాటినం ప్రత్తి చీడపీడలను గులాబీ రంగు పురుగుల్ని తట్టుకొని కాయలు లావుగా ఉండి ప్రత్తి తీయటం కూలీలకు చాలా సులువుగా ఉంటుందన్నారు. ఈ రకం చెట్టుకి 90 నుండి 110 కాయల వరకు వస్తున్నాయన్నారు సుమారు ప్రత్తి ఎకరానికి 12 నుంచి 16 క్వింటాలు దిగుబడి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా వైరా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీమతి కరుణశ్రీ పాల్గొని మాట్లాడుతూ రైతులకు పంటల సస్య రక్షణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపి, వేద సీడ్స్ ప్లాటినం రకం పత్తి విత్తనాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు నాటిన విధానము, వాటికి వాడిన మందులు గురించి అడగగా రైతులు వేద సీడ్స్ ప్లాటినం పత్తి విత్తనాలపై సంతృప్తి వ్యక్తం చేసి గత సంవత్సరం కూడా ఇదే రకం పత్తి విత్తనాన్ని వాడినట్లు ఏ డి ఏ కరుణశ్రీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల వ్యవసాయ అధికారి బి అశోక్ , ఏఈఓ నరేష్, డిస్ట్రిబ్యూటర్లు నారాయణదాసులాహోటి,కారేపల్లి డిస్టిబూటర్లు కారీ_క్, పుట్టా నాగేశ్వరరావు,తోటకూరి రమేష్ తో పాటు కంపెనీ ప్రతిని ధులు ఆర్ ఎం జి నర్సింగరావు, ఏరియా మేనేజర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, జె. మోహనా చారి, యస్ భాను కిరణ్, యస్. సామ్య, కే. నాగేశ్వరరావు, ఆర్ గణేష్, వైస్ ఎంపీపీ రావూరు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర





### ఎస్ ఏ ఓ శ్రీధర్

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ఎంతో కీలకపాత్ర వహించిందని ఎంపీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ ఎస్ ఏ ఓ శ్రీధర్ అన్నారు.చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్ఏ ఓ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరనారి భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరినుండి విముక్తి కల్పించిన వీరవనితగా పోరాడారని కొనియాడారు. రజకులకు సమాజంలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు నడిబొడ్డు నున్నటువంటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ సీతారాం గోపాల్, ఏడీలు సుధాకర్, నాగమల్లేశ్వరరావు, జే ఏ ఓ ఆర్ సత్యనారాయణ, బి పుష్పావతి, నాయకులు ఎం ప్రసాద్ తోపాటు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ చేగొమ్మ పాఠశాలకు వితరణ





కూసుమంచి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ చేగొమ్మ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస రావు డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి శ్రీదేవి నర్సింగ్ హోమ్, ఖమ్మం వారు వారి స్వంత ఖర్చులు 37వేల రూపాయలతో లయన్స్ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 125 మందికి డైరీలు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చూసి రాత పుస్తకాలు, నోట్స్ లు అందజేశారు ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు , డాక్టర్ బోలికొండ శ్రీదేవి , రీజనల్ చైర్ పర్సన్ డిసిపి రావు, సెక్రెటరీ శ్రీరామ్ , ట్రెజరర్ గోవిందరావు, లైన్స్ క్లబ్ మెంబర్స్ విశ్వేశ్వరరావు, డి నాగేశ్వరరావు, టి హుస్సేన్ వెంకయ్య , ఎన్ శ్రీనివాసరావు , రిటైర్డ్ ఎమ్మార్వో దుర్గయ్య , కుసుమంచి మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధాకృష్ణ , ఎ.ఎ.పీ.సీ చైర్మన్ వి.తిరుపమ్మ , నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కే సురేష్ , పాఠశాల సిబ్బంది గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు





పెనుబల్లి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రం విఎం బంజర్ సెంటర్ నందు శ్రీ చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షుడు పంతంగి వెంకటేశ్వర్లు అధ్యక్షతన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఎమ్మార్వో గంటా ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ, అలనాటి త్యాగ ధీరత్వం కలిగిన మహిళ మహిళ అని కొని ఆడారు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పాత్ర గణనీయమైనదని, ఆనాటి భూస్వామ్యం అయినటువంటి విసునూరు దేశముకు ఆగడాలను ఎదుర్కొని నిలబడిన వీరవనిత అని ఆయన అన్నారు, భూస్వాముల పెత్తనానికి బాంచన్ దోరా నీ కాళ్లు మొక్కుతున్న అనే నినాదానికి విరుద్ధంగా ఆంధ్ర మహాసభ పిలుపును ఎత్తుకొని ముందుకు పోరాటాలలో ఉవేత్తిన ఉద్యమాలు నిర్వహించిన, త్యాగశీలి అని ఆయన అన్నారు. భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన తెలంగాణ తెగును చూయించిన వీరత్వం కలిగిన మహిళ చిట్యాల ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు రేగుముడి అప్పయ్య, దేవరకొండ వెంకట్రావు, కావిటి సత్యనారాయణ, భోగి నరసింహ, భోగి మోహన్ రావు, రేగళ్ళ రాధమ్మ, రేగళ్ల సావిత్రి, గుడిపల్లి లక్ష్మీ, పంతంగి లక్ష్మీ, రేగుల వెంకటేశ్వరరావు, కనితల నరేంద్ర, కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చెన్నారావు, బి ఆర్ ఎస్ నాయకులు వంగ గిరిజాపతి రావు, మల్లెల శ్రీనివాస్ రావు ,సిపిఎం నాయకులు గాయం తిరుపతిరావు, తడికమల్ల చిరంజీవి, చలమాల నరసింహారావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేటి శ్రీనివాసరావు, హమాలీ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, కొండ ఏసోబు మొదలగువారు పాల్గొని, ఐలమ్మ విగ్రహానికి పూలు జల్లి ఘనమైన నివాళులు అర్పించారు.

# డంపింగ్ యార్డ్ను ఎత్తివేయండి





## కమీషనర్ కు సి.పి.ఐ వినతి

### సమయం ఇవ్వండి ప్రత్యామ్నాం చూస్తాం: కమీషనర్

ఖమ్మం, సెప్టెంబర్26, ప్రజా జ్యోతి: రావర్తనగర్ బి .సి. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో ప్రజలు రోగాల బారిన పడుతు న్నారని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి నుంచి దంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలనిసిపిఐ ఆధర్యంలో కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్యా కు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలోని 60వ వార్డులో ఏర్పాటు చేసిన డంపింగ్ యర్డుకు న నగరం లో ని వ్య ర్థాలను తరలిస్తున్నారని దీని వలన రోగాలు వ్యాపించడంతోపాటు భూగర్భ జాలాలు సైతం కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని వినతిపత్రంలో తెలిపారు. చిన్నపిల్లలకు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నామని ఆసుపత్రులు వ్యర్థాలను సైతం ఇక్కడికి తరలిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల వరదల వలన ఏర్పడిన బురధమ సైతం ఇక్కడికే తరలిస్తున్నారని దీనితో టి. ఎస్.జి.ఓస్ కాలనీ, ధానవాయిగూడెం కాపర్తినగర్ బి.సి. కాలనీ, రామన్నపేట, రమణ గుట్ట, గౌడన్న కాలనీలలో నివసిస్తున్న వేలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం దర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమీషనర్ ఆర్మ స్పందిస్తూ రావర్తినగర్ డంపింగ్ యార్డను త్వరలో మూసివేస్తామని, ప్రత్యామ్నయ స్థలాలను చూస్తున్నామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌటానా, ఖమ్మంనగర కార్యదర్శి ఎస్.కె. జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాది వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ వీరన్న, తా నిర్మల గాదె లక్ష్మినారాయణ, కరకణాల బాబు, సోమయ్య, బానోత్ చందర్, బోగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు,ఆటల్లో రాణించాలి.

### గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

ముదిగొండ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ) :ప్రభుత్వ పాఠశాలలను ప్రవేటుకు దీటుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని, విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటు,ఆటలో రాణించాలని గిడ్డింగ్ల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.కూసుమంచి జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముదిగొండ హైస్కూల్ లో గురువారం అయన బహుమతులు, మెమొంటోలు, ప్రశంసపత్రాలు అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వము పాటుపడుతుందన్నారు. ఉపాధ్యాయులువిద్యార్థులకువిద్యబుద్ధులు,నేర్పించడంతోపాటు,ఆటల్లోముందుఉంచాలన్నారు.నేను ఇదే పాఠశాలలో చదువుకున్నానని,పాఠశాలకు అవ సరమైన సౌకర్యాలు కల్పనకు నావంతుగా కృషి చేస్తానని రాయల చెప్పా రు. ఈకార్యక్రమంలోఎంఇఓలురమణయ్య,చలపతిరావు,శ్రీనివాసరావు,బాణాపురం,ముదిగొండహైస్కూల్ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరె డ్డి,శాంతి కుమారి,మాజీ వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, కాంగ్రెస్ మం డల అధ్యక్షులుకొమ్మినేనిరమేష్ బాబు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వరద బాధితులకు 6 క్వింటాళ్ల బియ్యం అందజేత.



సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.:మున్నేరు వరద బాధితులకు అండగా మేమున్నాము అంటూ, మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు 6 క్వింటాళ్ల బియ్యాన్ని గురు వారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వం కోల్పోయిన వారికి, ఎంతో కొంత అండగా మా సహాయం అందిస్తు న్నామని అన్నారు. బియ్యం వితరణ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వా రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నా రావు, కమల్ పాషా, దొడ్డ శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణ, పాను గంటి జోగారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఆకతాయిలపై కేసు నమోదు.




### ఎస్ ఐ, ఎన్. రాజారాం.

కారేపల్లి, సెప్టెంబర్ 26 ,ప్రజాజ్యోతి: కాలేజీ అమ్మాయిల ముందు బైక్ రైడ్ చేస్తూ, వారి ముందు స్టంట్ చేస్తూ, సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న ఐదుగురు ఆకతాయి మైనర్లపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ కొందరి ఫిర్యాదు మేరకు ఈరోజు మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఐదు టూ వీలర్ లు అదుపులోకి తీసుకొని, రైడర్ పై, ఆ బండ్ల ఓనర్ల పై కేసు నమోదు చేసి కోర్టుకు జతపరచడం జరిగిందన్నారు. ఈ మైనర్ డ్రైవింగ్ వల్ల ఆక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. కాలేజ్ అమ్మాయిల ముందు ఫోజులు కొడుతూ, స్టంట్ చేస్తూ, మండలంలో న్యూసెన్స్ క్రియేట్ చేస్తే వారిపై , వారి తండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న మైనర్ ఆకతాయిలను కౌన్సిలింగ్ చేసి, కోర్టుకు పంపడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

# రేపే మెగా జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాల భర్తీకి గాను రేపు (సెప్టెంబర్ 28న) శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలని మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు.



ముదిగొండ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ) : మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ (చాకలి) 129వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి తాసిల్దార్ కె సునీతఎల్జిబెత్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్ఐలు ఎస్కే వహీదాబేగం, ప్రసన్నకు మార్, యూడిసి నాగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర



### ఎస్ ఏ ఓ శ్రీధర్

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ఎంతో కీలకపాత్ర వహించిందని ఎంపీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ ఎస్ ఏ ఓ శ్రీధర్ అన్నారు. చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్ఏ ఓ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరనారి భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరినుండి విముక్తి కల్పించిన వీరవనితగా పోరాడారని కొనియాడారు. రజకులకు సమాజంలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు నడిబొడ్డు నున్నటువంటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ సీతారాం గోపాల్, ఏడీలు సుధాకర్, నాగమల్లేశ్వరరావు, జే ఏ ఓ ఆర్ సత్యనారాయణ, బి పుష్పావతి, నాయకులు ఎం ప్రసాద్ తోపాటు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు

### జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని లకారం టాంక్ బండ్ వద్ద సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వివిధ రకాల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురష్కరించుకొని ప్రపంచ పర్యాటక సంస్థ ఈ సంవత్సరం "పర్యాటకం, శాంతి" అనే అంశంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా యోచిస్తుందనీ, అందులో భాగంగా జిల్లా పర్యాటక శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు లకారం టాంక్ బండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పర్యాటక ప్రదేశ ప్రచార నిమిత్తం పులిగుండాల గుట్టలకు (కనకగిరి గుట్టలకు) పాఠశాల విద్యార్థినులకు సెప్టెంబర్ 28 శనివారం నాడు ఒక టూర్ ఏర్పాటు చేయటం జరిగిందని పర్యాటక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చాపల చెరువులో సున్నం వాడటం వల్ల కలిగే లాభాల గురించి మత్స్యకారులకు శిక్షణ తరగతులు






### చాప రొయ్యల పచ్చళ్లను తయారీపై మత్స్యకారులకు అవగాహన సదస్సు

### ముఖ్య అతథిగా డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్

### సీనియర్ శాస్త్రవేత్త

కూసుమంచి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి : మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూడాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపలతో తయారు చేసే విలువ ఆధారిత ఉత్పత్తుల వల్ల మత్స్య రైతులకు మరింత లాభాలు సమకూరుతాయని అందుచేత ఈ విలువ ఆధారిత చేపల ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని ప్రతి ఒక్క మత్స్యకారులు తప్పకుండా నేర్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల చెరువులలో సున్నం వాడకం వల్ల కలిగే లాభాలను గురించి తెలంగాణ మత్స్య రైతులకు వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా చేపల చెరువులలో సున్నం (అగ్రికల్చర్ లైమ్)చల్లించారు. అదేవిధంగా నర్సరీ చేపల చెరువులలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు మరియు నాణ్యమైన చేప పిల్లల ఎన్నిక చేసుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించి చేప పిల్లలను కౌంటింగ్ ఎలా చేయాలో నేర్పించారు. కుమారి జి. చాముండేశ్వరి, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, ఖమ్మం జిల్లా క్షేత్రస్థాయిలో మత్స్యకారుల యొక్క స్వహస్తాలతో చేపల యొక్క వివిధ రకాలైన విలువ ఆధారిత పదార్థాలను(ఫిష్ ఫింగర్స్, ఫిష్ బాల్స్, ఫిష్ బర్గర్స్, ఫిష్ కట్లెట్స్, ఫిష్ స్పైరల్స్) తయారు చేయించి చూపారు. ఎన్.లావణ్య మాట్లాడుతూ చేపలు మరియు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్యకారుల చేత చేపల రొయ్యల పచ్చళ్ళను వారి స్వ హస్తాలతో తయారు చేయించి చూపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా నుంచి 20 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ





### అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కె. రవిబాబు, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**




ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్, జిల్లాలో పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య, పరీక్ష నిర్వాహణకు చేస్తున్న ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు జిల్లా నుంచి 340 మంది టెన్త్ అభ్యర్థులు, 373 మంది ఇంటర్ అభ్యర్థులు హాజరు కానున్నారని, ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్ పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశామని, ఈ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఓపెన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాప్ లను మూసి వేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అవసరమైన భద్రత కల్పించాలని, ప్రశ్న పత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో ఓఆర్ఎస్, ఇతర మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన మేర ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి రోజు పరీక్షా సామాగ్రిని తరలింపు చేయాలని అదనపు కలెక్టర్ పోస్టల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందజేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన త్రాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె. రవిబాబు, ఉప జిల్లా వైద్యాధికారి డా. బి. సైదులు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ ఏ. సంపత్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సతీశ్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏ.సి.జి. ఈ.కె. ధన, జిల్లా కో ఆర్డినేటర్ టాస్ ఎం. పాపరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైసయ్య కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అడక్ కమిటీ చైర్మన్



బోనకల్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి: మండలంలోని ఆళ్లపాడు గ్రామ మత్స్య సహకార సంఘం సెక్రటరీ చెందిన మొండితోక మైసయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం మైసయ్య చిత్రపటానికి మత్స్యసహకార సంఘాలు జిల్లా అడక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళు ర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సహకార సంఘం డైరక్టర్ యంగల రవి, అధ్యక్షులు దారెల్లి తిరుపతయ్య, వేల్పుల రమేష్ బల్లి చిన్నవీరయ్య, డైరక్టర్లు శాంతయ్య, ప్రకాశ్రవు, సురేష్ సైదులు రోశయ్య విజయరత్నం పెద్దకృష్ణయ్య, జీవరత్నం, గద్దల వెంకటేశ్వర్లు, భూషణం తదితరులున్నారు.

# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం







**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం**

**వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు.మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు.ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ సెమిస్టర్ ఫలితాలలో మిస్టు విద్యార్థుల ప్రతిభ.

సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.:2023-2024 విద్యా సంవత్సరం గాను,గత ఆగస్టులో నిర్వహించిన ఎంబీఏ ద్వితీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో జేఎన్టీయూ ప్రకటించిన ఫలితాలలో మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్దం అపర్ణ 9.11, నూనావతు చెన్నమ్మ8.88, పగడాల జయప్రకాష్ 8.88, వారా శ్రీ కీర్తి రూప 8.88, మర్తా రమ్య 8.66, పోయాల మణి 8.66, శ్రీరాముల సంధ్యారాణి 8.66 జిపిఏలను సాధించారు. ఇటువంటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థి ,విద్యార్థులను ప్రిన్సిపల్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ షాకీర్ హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ టి రవిచంద్ర రెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకులు అభినందించారు.

# అనుమతులు లేని నిర్మాణం చేపట్టిన ఇంటిని కూల్చేసిన మున్సిపల్ అధికారులు



వైరా, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 14 వార్డు శాంతినగర్ ఎస్టీ కాలనీ రైతు వేదిక సమీపంలోని ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్ఎస్పీ కాలువపై నిర్మాణం చేపట్టిన ఇంటిని మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రొక్లైన్ తో కూల్చివేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎస్టి కాలనీ పక్కన ఎన్ఎస్పి కెనాల్ స్థలాలను కొంతమంది ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణాలను చేపట్టారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టడంతో మున్సిపల్ కమిషనర్ వేణు టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్ నిర్మాణ పనులను పరిశీలించి ప్రొక్లైన్తో బిల్డింగ్ నిర్మాణాన్ని తొలగింప చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపడుతున్న భవనాలను హైడ్రా అమలు చేయడంతో అక్రమ నిర్మాణం పనులను కూల్చి వేశారు. దీంతోపాటు మరి కొంతమంది స్థానికులు ఖాళీగా ఉన్న ఎన్ఎస్పి కెనాల్ పై ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనంలో ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు కర్రలు జెండాలు నిలిపి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్, రెవెన్యూ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పదోన్నతులు

### విద్యుత్ శాఖ జేఏవో గా ఎన్పీడీసీఎల్ సీఐటీయూ .కార్యదర్శి ఎం ప్రసాద్ పదోన్నతి.

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి : విద్యుత్ శాఖలో వివిధ తరగతి ఉద్యోగులకు గౌరవ సిఎండి శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గత అనేక సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు ఇవ్వడం జరుగుతున్నది . ఈ క్రమంలో ఇ. సురేంద్ర ప్రమోషన్లు అందజేశారు . జిల్లాలో జూనియర్ లైన్మెన్ , నుండి అసిస్టెంట్ లైన్మెన్ , లైన్మెన్లు , లైన్ ఇన్స్పెక్టర్ , సీనియర్ల ఇన్స్పెక్టర్ , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు , అకౌంట్స్ ఆఫీసర్స్ , డివిజనల్ ఇంజనీర్ తది తర ఆఫీసర్ పోస్టులు పదోన్నతలు ఇవ్వడం ఇవ్వడం జరిగింది . ప్రసాద్ ను అభినందించి జాయిన్ చేయించిన వారిలో ఎస్ సి ఓ .జి .శ్రీధర్, ఏ ఓ సీతారాం గోపాల్ , ఆర్. సత్యనారాయణ , శేషు , మాధురి , యూనియన్ నాయకులు ముకుంద రెడ్డి , కే. నాగేశ్వరరావు , పుష్ప రాణి , గోపి రెడ్డి , పలువురు అకౌంట్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు స్టాపు ఓ &



ఎం వీరిని అభినందించి నారు . అర్హత ఉన్న అందరికీ ప్రమోషన్లు ఇచ్చిన ప్రభుత్వానికి గౌరవ అధికారులకు యూనియన్ కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు .

# డంపింగ్ యార్డ్ ను సందర్శించిన కమిషనర్





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:ఖమ్మం మున్సిపల్ కమిషనర్ డంపింగ్ యార్డ్ ని సందర్శించారు డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ ప్రాసెసింగ్ గురించి మరియు అక్కడ ఉన్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఫెసిలిటీస్ నీ ఉపయోగంలోకి తీసుకువచ్చి కంపోస్ట్ ఎరువు తయారు చేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఆటోలు ట్రాక్టర్ల నుంచి తీసుకొచ్చి పొడి చెత్తని సేకరించే కేంద్రాన్ని పుర ప్రారంభించాలని అన్నారు తడి చెత్త పొడి చెత్త వేరేగా తీసుకువచ్చేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ కమిషనర్ తో చెప్పడం జరిగినది , డంపింగ్ యార్డ్ లో ముందు ఉన్నటువంటి 7 .5 ఎకరాలలో పట్టణ ప్రకృతి వనం లేదా పార్క్ ప్రపోజల్ ఉన్నందున బయోమైనింగ్ ఏజెన్సీ వాళ్ళని అది త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించడం జరిగినది వారు క్లియర్ చేయగానే మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని అన్నారు తదనంతరం ఏబీసీ సెంటర్ యానిమల్ బర్త్ కేర్ సెంటర్ సందర్శించి కుక్కలకి చేస్తున్న సర్జరీని చూడడం జరిగినది ఏ బి సి సెంటర్లో ఫ్యాన్లు లైట్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులు చెప్పారు. ఏబీసీ సెంటర్ వారితో మాట్లాడుతూ సెంటర్ ని ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉంచుకోవాలన్నారు.

## పల్లెలు పచ్చగా.. ఆహ్లాదకరంగా ఉండాలి...

### ఎంఎల్ఏ మట్టా.

### కార్యదర్శులు గ్రామపంచాయతీలోనే ఉండాలి..

సత్తుపల్లి సెప్టెంబర్26 ప్రజా జ్యోతి.:ప్రజలకు మంచి సేవలు చేయండి...ఎటువంటి ఇబ్బంది లేకుండా నేను మీకు అండగా ఉంటానని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీవో, సెక్రెటరీ లకు రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి, సింగరేణి ప్రభావం ఎక్కువగా ఉన్నందువలన మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు కరెంటు వైర్లు కింద వేయవద్దని, గ్రామాల్లో దోమలు నివారించేందుకు ఫాగింగ్ ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు ప్రభలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కార్యదర్శి గ్రామపంచాయతీలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా ప్రజలు సమస్యతో వస్తే సానుకూలంగా స్పందించి, వీలుపడకపోతే మీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వారం, వారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని సమస్యలు లేని పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలు ఏమైనా సర్టిఫికెట్ల కోసం వస్తే నెలలు తరబడి తిప్పించుకుండా, స్పందించి త్వరితగతిన పూర్తి చేయాలి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజల నుంచి నాకు కంప్లైంట్ రాకుండా మీరు పని చేయాలన్నారు. సీజనల్



వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్యం పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో, నూతన కార్యదర్శులు ఆమెని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీఓ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కొప్పుల నరేందర్ రెడ్డి, రమేష్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,రాకేష్, వినుకొండ కృష్ణ,కమల్ పాషా, గాదే చెన్నారావు, పువ్వాళ ఉమా, భీమిరెడ్డి సుబ్బారెడ్డి సెక్రెటరీలు ఉన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత

వైరా, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో ఆర్యవైశ్యుల్లో కూడా ఎంతోమంది పేదవారు ఉన్నారని అటువంటి వారి కోసమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత అన్నారు. వైరా శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభ లో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో అన్ని పార్టీల వారు, అన్ని రకాలుగా ఆర్యవైశ్యుల్ని ఉపయోగించుకుంటున్నారని, రాజకీయ ప్రాధాన్యత మాత్రం తక్కువగా ఉన్నదని రాబోయే రోజుల్లో ఆర్యవైశ్యుల రాజకీయ ప్రవేశం పెరగాలని, రాష్ట్రంలో ఆర్యవైశ్యుల శాతానికి అనుగుణంగా రాజకీయాల్లో కూడా అవకాశం ఇవ్వాలని, ఇది నాకు జరిగిన సన్మానంగా భావించటం లేదని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘానికి జరిగినట్లుగా భావిస్తున్నానని, ఆర్యవైశ్యులకు ఎవరికి ఎటువంటి పని ఉన్న నన్ను సంప్రదించాలని, వ్యాపారస్తులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వైరా నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే గ్రంధి ప్రవీణ్ ద్వారా తన దృష్టికి తీసుకొని రావచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఆర్య వైశ్యులు ముందుంటారని, ఎవరికి అన్యాయం చేయని వ్యక్తులు ఆర్యవైశ్యులని, వారికి అన్ని వేళల నా సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, మిట్టపల్లి నాగి ,శీలం వెంకటరెడ్డి, ఏదునూరి సీతారాములు, కల్వ సుజాత అభిమాన సంఘ బాధ్యులు అనుమోలు భాస్కరరావు, గ్రంధి ప్రవీణ్, తాటికొండ రాము మిట్టపల్లి శ్రీనివాసరావు ,పెనుగొండ ఉపేంద్రరావు, రాయల నారాయణరావు, బండారుపల్లి కృష్ణారావు, మొరిశెట్టి జనార్ధన్ మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజారావు అనుమోలు కుమారి, మిట్టపల్లి మంజుల, గ్రంధి పద్మ పెనుగొండ సరిత, తాడికొండ వాణి రాయల ఉమారాణి, కొణిజర్ల సుజాతనగర్, కామేపల్లి, మధిర, ఖమ్మం మండలాల ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొని కల్వ సుజాతకు గజమాలతో ఆహ్వానం పలికి భారీ ర్యాలీ ,సన్నాయి మేళం, కోలాటాల బృందంతో సభాస్థలి వద్దకు తీసుకొని వచ్చి అభినందనలు తెలియజేసినారు.

# కమీషనర్ల బదిలీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి లో లేదు

**సిపిఎం గండగలపాడు మహాసభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



వైరా, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ): వైరా మున్సిపాలిటీ కమీషనర్ల బదిలీ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. గురువారం వైరా గండగలపాడు గ్రామ సిపిఎం శాఖ మహాసభలు పల్లె బోయిన కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యా సాగర్ రావు ఆవిష్కరణ చేశారు. మహాసభలు ప్రారంభం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడి ఆరు సంవత్సరాల పూర్తి అయితే ఇప్పటి కి పన్నెండు మంది కమీషనర్ లు వచ్చి బదిలీ పై వెళ్ళారు అని రాజకీయ జోక్యం తో కమీషనర్ లు పనిచేయాలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కి వచ్చిన ఇరవై కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా వెనుకు వెళ్ళాయి అన్నారు. ఆ నిధులు వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కి తిరిగి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మధ్యలో నిలిచిపోయిన అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు చింత నిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు, ఇమ్మడి సుధీర్ సంక్రాంతి కృష్ణమూర్తి, దేవభక్తిని నరిసింహారావు, చేబ్రోలు కృష్ణమూర్తి, కిన్నెర మోతీ, కిన్నెర నారాయణ,చిత్తారు మురళి, కామినేని రవి ,పాపగంటి రాంబాబు, రాచ్చబంట్టి విజయ, గుమ్మా లక్ష్మి సాయి,దూద్దుకూరి వీరమ్మ, సీతారామమ్మ, ఇమ్మడి వీరభద్రం,బలేబోగు తిరుపతిరావు, ఖాజా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరులు ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఘనంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలు**

**మొదటి శాఖ కార్యదర్శిగా చింతల చెరువు రమేష్**

**రెండవ శాఖ కార్యదర్శిగా పెద్దప్రోలు రామారావు ఎన్నిక**

**పాల్గొన్న పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు**





బోనకల్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో సీపీఎం గ్రామశాఖ మహాసభలు గ్రామ కార్యదర్శి పెద్దప్రోలు కోటేశ్వర రావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి.గురువారం సీతారాం ఏచూరి ప్రాంగణంలో గ్రామ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్లు కామ్రేడ్ తాల్లూరి దుర్గమ్మకి,కామ్రేడ్ పెరబత్తిన నాగేశ్వరరావుకి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు చింతల చేర్వు కోటేశ్వరరావు,మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వర రావులు నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.గ్రామ మహాసభలో సిపిఎం గ్రామ శాఖను రెండ్ శాఖలుగా విభజించారు.మొదటిశాఖ కార్యదర్శిగా చింతలచెర్వు రమేష్,2వ శాఖ కార్యదర్శిగా పెద్దప్రోలు రామారావును ఏకగ్రీవంగా ఎన్నికొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతారం ఏచూరిలాంటిమహానాయకుణ్ణి కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. భవిషత్ లో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనలన్నారు. అమరులు ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘోర విషాదం

పాట్నా: పండుగ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో విషాదం నెలకొన్నది. నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తూ పిల్లలు, మహిళలు గల్లంతయ్యారు. 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా 46 మంది నీటిలో మునిగి